# ప్రవచింపబడిన రాజ్యము మరియు ప్రపంచ చరిత్ర

**పాఠ్యోద్దేశం:** దానియేలు దేవుని కొరకు మాటలాడెననియు, అందువలన ప్రపంచ చరిత్రను మనము అంగీకరించిన యెడల దేవుని రాజ్యమును గూర్చిన వాస్తవమును కూడ మనము అంగీకరింపవలసియున్నదని చూపుట.

## ఉపోద్ఘాతము

మనము క్రీస్తుకు పూర్వము రమారమి ఆరువందల యేండ్ల క్రిందట బబులోనుకు చెరగొనిపోబడిన యూదులమైయుండిన యెడల మన జాతియొక్క భవిష్యత్తు ఎంతో అస్తవ్యస్తము (very dismal)గా అగుపించును. అబ్రాహాము, మోషే, దావీదు మరియు ఇతరులకు ఈయబడిన దేవుని వాగ్దానములయందు మన విశ్వాసము చలింపబడి (shaken) యుండెడిది. చరిత్రలో ఆ సమయమందు మనమెరిగి యుండగల అత్యంత ఆదరణకరమైన వ్యక్తి ప్రవక్తయైన **దానియేలు** అగును. ఈ ప్రవక్త చారిత్రాత్మక ప్రవచనము (historical prophecy) యొక్క విశాల దృక్పథమును మన కిచ్చి యుండెను. దేవుని రాజ్యమును గూర్చియు, యేసు రాజుగానుండు దాని స్థాపనను గూర్చియు తెలియజేయు ప్రవచనములన్నింటిలో అది మనలను అమర్చగలదు. దానియేలు వలె ఈ ప్రవచనములలో కొన్నింటి నెరవేర్పును చూచువరకు మనము బ్రతికి యుండకపోవచ్చును అయినను, బబులోను దేశములో బంధీలుగా బ్రతికిన డెబ్బది సంవత్సరముల కాలములో దేవుని యందలి మన విశ్వాసమును కొనసాగించు కొనుటకవి సహాయపడియుండెడివి.

ఈ క్రిందివ్వబడినవి, దానియేలు కాలము నుండి క్రీస్తు మొదటిసారి వచ్చు వరకు, లౌకిక మరియు బైబిలు చరిత్రలో జరిగిన కొన్ని సంఘటనలైయున్నవి. ఇది మన ప్రవచనాల అధ్యయనమును మరియు సువార్తల అధ్యయనమును వృద్ధిపరచును. F.F. Bruce మరియు ఇతరుల ద్వారా వ్రాయబడిన బైబిలు చరిత్ర పుస్తకమును చూడండి.

ఎ. బబులోను రాజ్యము: బబులోను రాజైన నెబోపొలాస్సెరు క్రీ॥పూ॥ 625లో అష్షూరును వశపరచుకొనుట ప్రారంభించి క్రీ॥పూ॥ 612లో ముగించెను.

1. నెబుకద్నెజరు బబులోను రాజైన తరువాత క్రీ॥పూ॥ 605, 597 మరియు 586లో యూదాను జయించి, ప్రతిసారి యూదులను చెరగొని పోయెను.
2. క్రీ॥పూ॥ 605లో దానియేలు చెరగొనిపోబడెను (దానియేలు 1:1). అతడక్కడ క్రీ॥పూ॥ 537 చివరి వరకు జీవించియుండెను (దానియేలు 10:1).

బి. పారసీకుల రాజ్యము: క్రీ॥పూ॥ 539-331.

1. క్రీ॥పూ॥ 539లో పారసీకులు మరియు మాదీయులు యుద్ధము లేకుండానే బబులోనును వశపరచుకొనియున్నారు.
   - ఎ. మాదీయుడగు దర్యావేషు 62 సం॥లప్పుడు పరిపాలించాడు (దానియేలు 5:31; 6:28.
   - బి. క్రీ॥పూ॥539 నుండి 530 వరకు కోరెషు పరిపాలించాడు (దానియేలు 1:21; 6:28; 2 దిన. 36:22; యెషయా 45:1-4.
   - సి. దర్యావేషు మరియు కోరెషు సహపాలకులై యుండవచ్చును.
2. నెబుకద్నెజరు దర్శనము:
   - ఎ. దానియేలు 2:36-38, బబులోను రాజ్యము
   - బి. దానియేలు 2:39-40, 2,3,4వ రాజ్యములు రావలసియున్నది
   - సి. దానియేలు 2:44 దేవుని రాజ్యము
3. నాలుగు రాజ్యములు మరియు ఒక రాజ్యపు దానియేలు దర్శనము
   - ఎ. దానియేలు 7:2-7 సింహము, ఎలుగుబంటి, చిరుతపులి మరియు ఘోర భయంకర జంతువు.
   - బి. ఐదవది దేవుని రాజ్యము. దానియేలు 7:18,27.
4. ఎనిమిదవ అధ్యాయములో దానియేలు దర్శనము
   - ఎ. 8:3లో రెండు కొమ్ముల పొట్టేలు 8:20లోని పారసీకులు మరియు మాదీయులు
   - బి. 8:5లో పడమటి నుండి వచ్చిన ఒక కన్నుగల మేకపోతు 8:21; 9:20లోని గ్రీకులు.
     8:22లో ఒక కొమ్ము స్థానములో వచ్చిన నాలుగు కొమ్ములు క్రీ॥పూ॥323లో అలెగ్జాండరు మరణం తరువాత విడిపోయిన గ్రీకు సామ్రాజ్యము.

సి. గ్రీకు సామ్రాజ్యము: యెరూషలేములో పారసీకుల ఆదిపత్యాన్ని గ్రీకులు పొందారు.

క్రీ॥పూ॥ 334లో గొప్ప అలెగ్జాండరు పారసీకులపై దండెత్తి మూడు సంవత్సరముల కాలములో వారిని తొలగించటం ముగించాడు (దానియేలు 11:2-4). క్రీ॥పూ॥ 323లో భారతదేశం నుండి బబులోనుకు వస్తూ మార్గమధ్యములో అలెగ్జాండర్ మరణించాడు. అది యూదులను ఎలా ప్రభావితం చేసినదో క్రిందచూపించబడినది:

1. క్రిందున్నవారు అలెగ్జాండరు రాజ్యమును విభజించుకొనిన అతని నలుగురు సైన్యాధిపతులు:
   - ఎ. ఐగుప్తులో టాలమి

బి. బబులోను (ఆసియా) సెల్యూకస్

సి. పశ్చిమాసియాలో యాంటిగొనస్

డి. చివరిగా మాసిదోనియాను, గ్రీసును తన ఆధీనములో ఉంచుకొన్నవాడు - కసండర్. (అలెగ్జాండరు వారసులు, మూర్ఖులైన అతని సహోదరులు ఫిలిప్పి, అర్రిబేయస్ మరియు అలెగ్జాండరు భార్యలలో ఒకరైన రోగ్జానా పుత్రసంతు. సైన్యాధిపతియైన పెర్దికస్ ఇతర సైన్యాధిపతులతో కలిసి వారికి సంరక్షకులుగా ఉన్నప్పటికి వారసులు తొలగింపబడ్డారు).

2. క్రీ॥పూ॥ 275లో వంశాధికారాలు క్రింద విధముగా ఉన్నవి.

ఎ. ఐగుప్తులో టాలమి. ఇది యెరూషలేమును కలుపుకొని ఉన్నది.

బి. ఆసియాలో సెల్యూకస్.

సి. మాసిడోనియాలో యాంటినోయిడస్

3. దానియేలు 11:5,6; ఐగుప్తులో దక్షిణమున టాలమి రాజు మరియు ఆసియాలో ఉత్తరమున సెల్యూసిడ్ రాజు.

4. క్రీ॥పూ॥ 200లో - సెల్యూసిడ్ రాజ్యాధిపతియైన యాంటికస్ III ఐగుప్తు రాజైన టాలమి V తో యెర్దాను నదియొద్ద పానియన్ యుద్ధములో యెరూషలేమును సెల్యూసిడ్ రాజ్యములో కలుపుకున్నాడు.

5. క్రీ॥పూ॥ 190లో యాంటికస్ III మాగ్నేసియా యుద్ధములో రోమనుల చేతిలో ఓడిపోయి రోముకు భారీ నష్టాన్ని చెల్లించాడు. (రోము క్రీ॥పూ॥ 202లో చివరి పునిక్ యుద్ధములో కార్థేజ్‌పై గెలిచి, తూర్పును జయించుటకు తన సైన్యమును నడిపించింది).

6. దానియేలు 11:29,30 లో యాంటియోకస్ V లేక ఎపీఫినస్ ఉత్తర రాజ్యపురాజు.

7. ఈ సమయములో జడోకు (యాదోకు) కుటుంబీకుడైన ఓనియాస్ యాజకత్వం నెరపాడు.

8. హసిడిమ్‌లు అని తెలియబడిన సాంప్రదాయవాదులైన యూదులు హెల్లేనీయుల సంస్కృతిని వ్యతిరేకించారు. హల్లేయుల వాదాన్ని వ్యాప్తి చేయునట్లు తనను ప్రధాన యాజకుని చేయమని ఓనియస్ సహోదరుడైన జాసన్ యాంటియోకస్‌ను వెంబడించాడు. (హెల్లేనీయుల వాదము గ్రీకు మరియు ఇతర సంస్కృతుల సమ్మేళనం).

9. జడోకు వంశస్థుడు కాని మెనెలస్ యాంటియోకస్ నుండి ప్రధాన యాజకత్వమును కొనుక్కొన్నాడు, ఓనియస్ హత్యగావింపబడ్డాడు.

10. క్రీ॥పూ॥ 168లో యాంటియోకస్ ఐగుప్తుతో అనేక యుద్ధాలు చేశాడు, తరువాత రోము అతనిని ఐగుప్తునకు దూరముగా ఉండమని చెప్పినది. (ఈ ప్రాంతముపై అధిపత్యాన్ని పొందినది).

11. సెల్యూసిడ్ రాజులు ప్రతి సంవత్సరం రోముకు అధిక ధనము చెల్లించవలసి వచ్చుట వలన యాంటియోకస్ IV నిరంతరం ధనం సంపాదిస్తూ ఉండేవాడు. అతడింతకముందే యెరూషలేము దేవాలయపు ధననిధినుండి 1800 తులముల బంగారమును తీసుకువెళ్ళాడు.

12. నాశనము కలుగజేయు హేయమైన వస్తువు - క్రీ॥పూ॥ 168 లేక 167. దానియేలు 11:31) - యాంటియోకస్ ఎపిఫినెస్ యూదులు తమ ఆరాధనను ఆపుచేయాలని ఆజ్ఞాపించి, వారిపండుగలన్నిటిని రద్దుజేశాడు. అతడు యూదుల సున్నతి అభ్యాసమును మానిపించి యెరూషలేము దేవాలయములో జియస్ (zeus) దేవతను ప్రతిష్ఠించాడు.

13. హస్మానియన్ యూదా కుటుంబీకులు తిరుగుబాటు ఉద్యమం ప్రారంభించారు. ఐదుగురు కుమారుల తండ్రియైన మత్తతియా మోదిన్‌లో జియస్ దేవతకు బలి అర్పించబోతున్న యూదా పౌరుని చంపాడు. అతడు సెల్యూసిడ్ రాజులకు వ్యతిరేకముగా, క్రీ॥పూ॥ 167 నుండి 164లో అతడు మరణించు వరకు ఉద్యమాన్ని నడిపించాడు.

ఎ. యూదాస్ మక్కబీయస్ (హామర్) మత్తతియా యొక్క పెద్ద కుమారుడు. అతడు మరణించక ముందు క్రీ॥పూ॥ 164 నుండి 160 వరకు బందిపోటు యుద్ధాల ద్వారా యెరూషలేము ప్రాంతమును కాపాడి మందిరమును శుద్ధిచేసినాడు. ఆ ఉత్సవాన్ని “హనుక్కా” అని పిలిచారు. యూదులు ఇప్పటికి యూదాస్ క్రియలకు జ్ఞాపకార్థముగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

బి. యెరూషలేమునకు ఉత్తరముగా ఉన్న బేత్‌హోరోను వద్ద జరిగిన యుద్ధములో యూదాస్ చంపబడిన తరువాత, యోనాతాను 17 సం॥లు తిరుగుబాటు ఉద్యమాన్ని కొన సాగించాడు. ఇతడు జాదోకు కుటింబీకుడు కాకపోయి నప్పటికి, ప్రధానయాజకుని స్థానమును అధిష్టించుటకు యోనాతాను సెల్యూసిడ్ రాజైన బాలాస్ ద్వారా అనుమతిని సంపాదించాడు. జాదోకు కుటుంబీకులందరూ ఐగుప్తునకు పారిపోయారు.

సి. క్రీ॥పూ॥ 143లో మత్తతియా మరొక కుమారుడైన సైమన్ యూదా నాయకత్వమును స్వీకరించాడు. ఈ సమయానికి రోమా యూదా నుండి స్వతంత్ర దేశముగా గుర్తింప బడినది.

డి. క్రీ॥పూ॥ 140లో సెల్యూసిడ్ పాలకుడు సైమన్‌ను అధిపతిగా నియమించాడు. అతడు ప్రధానయాజకుడు మరియు సైన్యాధిపతి కూడ.

14. క్రీ॥పూ॥ 134లో సైమన్, అబూబస్ కుమారుడు, తన అల్లుడు అయిన టాలమి ద్వారా చంపబడ్డాడు. సైమన్ కుమారుడైన జాన్ హైర్కానస్ తన తండ్రి స్థానమును తీసుకొన్నాడు.
15. యూదా నాయకుల మధ్య రేగిన వివాదం ఫలితముగా, యూదులలో పరిసయ్యుల పక్షము వారు మొట్టమొదటిగా చరిత్రలో కనిపిస్తారు. వారు జాన్ హైర్కానస్‌కు విరోధముగా ఉండుట వలన, అతడు యూదులలో మరొక పక్షము వారైన సద్దూకయ్యుల సహాయాన్ని పొందజూచాడు. ఈ సమయములో హసిడిమ్స్ అనువారు చరిత్ర దాఖలాల నుండి కనుమరుగవ్వటం కనిపిస్తుంది.
16. జాన్ హైర్కానస్, యూదా భూభాగమును దాని పూర్వపు పరిమాణమునకు తెచ్చుటకు ప్రయత్నించాడు. అతడు ఎదుమీయులను (ఏదోము) చెరపట్టి వారికి సున్నతి చేయించాడు. రాజైన హేరోదు తండ్రి ఎదోమీయుడు.
17. జాన్ కుమారుడైన అరిస్టోబులస్ రాజు బిరుదును స్వీకరించి క్రీ॥పూ॥ 104 నుండి 103 వరకు ఒక సంవత్సరం యూదాను పరిపాలించాడు.
18. అరిస్టోబులస్ మారు సహోదరుడైన అలెగ్జాండర్ జాన్నెయస్ తరువాత రాజు. ఇతడు అరిస్టోబులస్ భార్యయైన సలోమి అలెగ్జాంద్ర ద్వారా జైలు నుండి విడిపింపబడినాడు. ఆమె అలెగ్జాండరును వివాహమాడి అతనికి రాజ్యమును, ప్రధానయాజకత్వమును అప్పగించినది. ఇతడు క్రూరుడైన యోధుడు. అతడు క్రీ॥పూ॥ 76లో మరణించునప్పటికి, దాదాపు అసలైన ఇశ్రాయేలు భూభాగముపై ఆధిపత్యాన్ని చెలాయించాడు.
19. సలోమి అలెగ్జాంద్ర యూదాను తొమ్మిది సంవత్సరములు పరిపాలించినది. ఆమె పరిసయ్యులతో సమాధానపడినది. ఆమె పెద్ద కుమారుడైన హైర్కానస్ 2 ప్రధానయాజకుడు. ఆమె మరో కుమారుడైన అరిస్టోబులస్ 2 సైన్యాధ్యక్షుడు.
20. క్రీ॥పూ॥ 67లో సలోమి మరణించినప్పుడు, అరిస్టోబులస్ సద్దూకయ్యుల సహాయముతో, తన సహోదరుడైన జాన్ హైర్కానస్2 కు విరోధముగా ఉద్యమము నడిపి, అతని నుండి రాజ్యమును, ప్రధాన యాజకత్వమును పొందాడు.
21. ఎదుమియ రాజైన యాంటిపతర్, నెబాటియన్ రాజైన అరెతాస్ సహాయముతో హైర్కానస్2కు సహకరించి అరిస్టోబులస్‌ను ఓడించారు. అయితే రోము ఈ పౌర యుద్ధాన్ని గుర్తించలేదు.

సి. యూదాపై రోమా ప్రభుత్వము:

1. క్రీ॥పూ॥ 63లో రోమా అధిపతియైన పాంపే యెరూషలేమును వశపరచుకొనుట ద్వారా యూదా స్వాంతత్ర్యము అంతమయింది. యెరూషలేము నాశనము చేయబడినది, క్రీ॥శ॥ 70లో మరొక రోమా రాజైన టైటస్ ద్వారా దేవాలయము కాల్చివేయబడినది. యూదులు, క్రీ॥శ॥ 1948లో యెరూషలేముపై పాక్షిక ఆధిపత్యము పొందినప్పటికి, దేవాలయము తిరిగి ఎప్పటికి నిర్మింపబడలేదు.
2. పాంపే, హైర్కానస్‌కు యాజకత్వమును నిశ్చయించాడు, అయితే, ఇశ్రాయేలీయులకు రాజు బదులు వకీలు ఇవ్వబడ్డాడు. అతడు ఎదోమీయుడైన యాంటి పతేరు.
3. క్రీ॥పూ॥ 47లో జూలియస్ సీజర్, యూదాకు వకీలుగా యాంటెపతేరును నియమించాడు. యాంటెపతేరు తన ఇద్దరు కుమారులు హేరోదు మరియు ఫాసెల్‌ను యూదాకు, గలిలయకు సైన్యాధ్యక్షులుగా నియమించాడు.
4. క్రీ॥పూ॥44లో బ్రూటస్ మరియు కాసియస్ ద్వారా జూలియస్ సీజర్ చంపబడిన తరువాత, మార్కు ఆంతోని మరియు ఆక్టీవియన్ యూదా తిరుగుబాటును అణచివేశారు, మార్కు ఆంతోని యూదాను పరిపాలించాడు.
5. క్రీ॥పూ॥ 43లో యాంటిపతేరు చంపబడ్డాడు. ఆంతోని యాంటిపతేరు కుమారుని యూదాకు సహ అధిపతిగా నియమించాడు.
6. పార్తీయులు సిరియా, యూదామీదుగా రోమా సైన్యమును నడిపించి, హైర్కానస్ మేనల్లుడైన యాంటిగోనస్‌ను క్రీ॥పూ॥ 40 నుండి 37 వరకు యెరూషలేములో యాజకుడు మరియు రాజుగా ఉంచారు. ఈ సందర్భములో హేరోదు తప్పించుకొన్నాడు, ఫాసెల్ జైలులో ఆత్మ హత్య చేసుకొన్నాడు.
7. మూడు నెలల యుద్ధానంతరం, క్రీ॥పూ॥ 37లో రోము ఆశీర్వాదాలతో హేరోదు రాజుగా యెరూషలేమునకు తిరిగి వచ్చాడు.
8. హేరోదు హాస్మొనియన్ రాజకుమార్తెయైన మరియామ్నేను వివాహం చేసు కొన్నాడు. ఆమె తండ్రి అరిస్టోబులస్ పెద్ద కుమారుడైన అలెగ్జాండర్, ఆమెతల్లి హైర్కానస్ 2 కుమార్తెయైన అలెగ్జాంద్ర రాజైన గొప్ప హేరోదు రోమా ఆధిపత్యము క్రింద క్రీ॥పూ॥ 37 నుండి క్రీ॥శ॥ 4 వరకు పరిపాలించాడు.

## పాఠము

బబులోనులో నెబుకద్నెజరు పాలించిన ఆరంభ సంవత్సరములలో దానియేలు తెలివైన, అందమైన యూదుడైన యౌవనుడు (దానియేలు 1:4). విదేశమందు అన్యుడైన రాజుయొక్క పరిపాలన క్రింద అతడుండినను, దేవునికి నమ్మకముగా ఉండుటకు అతడు నిశ్చయించుకొనెను

(దానియేలు 1:8; 6:3-28). అంత్యదినములలో జరుగబోవు సంగతులను తెలియజేయుటకు దేవుడు దానియేలును వినియోగించు కొనెను. తనయొక్క సమాచారమునకు ఆధారమెవరో **రాజైన నెబుకద్నెజరునకు** దానియేలు చెప్పిన విషయమే ఈ క్రింది వివరణ.

> *దానియేలు రాజు సముఖములో ఈలాగు ప్రత్యుత్తరమిచ్చెను. "రాజడిగిన యీ మర్మము జ్ఞానులైనను గారడీ విద్యగలవారైనను శకున గాండ్రయినను, జ్యోతిష్కులైనను తెలియజెప్పజాలరు. అయితే మర్మములను బయలు పరచగల దేవుడొకడు పరలోక మందున్నాడు. అంత్యదినములయందు కలుగ బోవు దానిని ఆయన రాజగు నెబుకద్నె జరునకు తెలియజేసెను". దానియేలు 2:27,28*

క్రీ. పూ. 605లో, రాజైన నెబుకద్నెజరు యూదాను చెరగొని పోయెనని చరిత్ర కారులు మనకు చెప్పుచున్నారు. క్రీ॥పూ॥ 597లో యెరూషలేము బబులోనుసైన్యములకు లొంగిపోయినది, వారు చివరగా దానిని క్రీ॥పూ॥ 586లో నాశనము గావించిరి. బబు లోనును జయించినవారు మాదీయ పారసీకులు ఇశ్రాయేలీయుల డెబ్బది సంవత్సరముల చెర అనంతరము వీరు వారిని యెరూషలేమునకు తిరిగి వెళ్ళనిచ్చిరి. ఇశ్రాయేలీయులు యెరూషలేమునకు తిరిగి వచ్చినది క్రీ. పూ. 539 సంవత్సరము కావచ్చును. పారసీకపు రాజైన కోరెషు ఏలుబడిలో మూడవ సంవత్సరము లో కూడ దానియేలు దేవుని యొద్ద నుండి సమాచారమును పొందుచుండెను. కావున దానియేలు, ఒక్క శతాబ్దములోనే మూడు భాగముల కాలము (75 సంవత్సరములు) దేవుని ప్రవక్తగా పనిచేసియుండెనని మనము నిర్ధారించగలము (దానియేలు 10:1).

ఆ యా రాజులను, వారివారి రాజ్యములను గూర్చి దానియేలు పొందిన సందే శములన్నిటిని సమన్వయ (correlate) పరచిన యెడల ప్రపంచము నేలిన నాలుగు గొప్ప సామ్రాజ్యములను గూర్చిన పూర్తి చిత్రము (total picture)ను అవి మనకిచ్చును. అవేవనగా బబులోను, మాదీయ పారసీకము, గ్రీకు మరియు రోమా సామ్రాజ్యములు. క్రీ. పూ. 334లో గ్రీకు సామ్రాజ్యము వారియొక్క విజయములలో అంతర్జాతీయ మాయెను. క్రీ. పూ. 149 నుండి క్రీ. శ. 476 వరకు రోమా సామ్రాజ్యము కొనసాగినది. దానియేలు ప్రవచనములో ఈ నాల్గవ రాజ్యము మనకు అర్థవంతముగా నున్నది. ఏలయనగా, క్రీస్తు రాజుగా ఉండి ఏలబోవు దేవుని రాజ్యము ఈ కాలములోనే ప్రపంచములోని విశ్వాసులకందరికిని అందుబాటులో నుండునని దేవుడు ప్రకటించెను. ఈ క్రింది లేఖనమును దయచేసి గమనించుడి.

> *ఆ రాజుల కాలములలో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును. దానికెన్నటికిని నాశనము కలుగదు. ఆ రాజ్యము దాని పొందినవారికి గాక మరెవరికిని చెందదు అది ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయును గాని అది యుగముల వరకు నిలుచును. దానియేలు 2:44*

ఈ నాలుగు రాజ్యములను సూచించుటకు (represent) ఒకే ఒక ప్రతిమ రెండవ అధ్యాయములో వర్ణించబడినది. ఇది **రాజైన నెబుకద్నెజరు యొక్క కలయై యుండెను,** మరియు దానియేలు ఆ కల భావమును చెప్పియుండెను (దానియేలు 2:26). కల 31-35 వచనములలోను తెలియజేయబడినది. 36-45 వచనములో భావము చెప్పబడినది. ఈ కలలో (particular dream) మొదటి రాజ్యము మాత్రమే గుర్తింపబడినది. అదే బబులోను సామ్రాజ్యము (37వ వచనము). "చేతి సహాయములేక తీయబడి సర్వభూతలమంత మహాపర్వతమైన ఆ రాయి" మీదనే మన ఆసక్తి కేంద్రీ కృతము (Focus) కావలసియున్నది (34,35 వచనములు). ఈ రాయి క్రీస్తు సంఘమై యున్నది (మత్తయి 16:18,19).

బబులోను రాజైన బెల్షస్సరు పరిపాలన కాలములో నాలుగు మిక్కిలి గొప్ప జంతువులు సముద్రమునుండి పైకెక్కుట 7వ అధ్యాయములో దానియేలు చూచెను. 2-14 వచనములలో కలయు, 17-28 వచనములలో దాని భావమును ఇయ్యబడినది. ఈ కలలో కూడ **నాల్గవ రాజ్యములో** సంభవింపబోవు సంగతులకే అత్యధిక ప్రాధాన్యత (emphasis) ఈయబడినది. ఈ రోమా సామ్రాజ్య కాలములో పరిశుద్ధులు రాజ్య మేలుట మనము చూడగలము (22వ వచనము).

ఈ కలలో క్రీస్తు రాజ్యము ఒక వాస్తవమాయెను. యేసు పరలోకము, భూమిపై ఏలును. సంఘమే మానవ ప్రమేయమైన ఆయన రాజ్యము (కొలొస్స. 1:18). యేసు పునరుత్థానుడైన తరువాత మొదటి పెంతెకొస్తు దినమున రాజ్యములో ప్రవేశించిన ప్రథమ పౌరులను గూర్చిన ప్రవచనము 600 యేండ్లకు పూర్వమే ప్రకటింపబడుటను ఈ క్రింది లేఖనములో గమనించుడి (అపొ. కార్య. 2:47).

> *ఆకాశమంతటి క్రిందనున్న రాజ్యమును అధికారమును రాజ్య మహత్యమును మహోన్నతుని పరిశుద్ధులకు చెందును. ఆయన రాజ్యము నిత్యము నిలుచును, అధికారులందరును దానికి దాసులై విధేయులగుదురు. ఇంతలో సంగతి సమాప్త మాయెను అని చెప్పెను. దానియేలు 7:27*

రోమా సామ్రాజ్య కాలములో క్రీ. శ. 30లో క్రీస్తురాజ్య స్థాపనతో ఈ ప్రవచనము లన్నియు ఎట్లు ఏకీభవించుచున్నవో మనము తరువాత పాఠములలో గ్రహించు కొందము. క్రీస్తు రాజుగా నున్న దేవుని రాజ్యము ఈ కాలములోనే ప్రకటింపబడినది. క్రీస్తునందున్న దేవుని సంఘము స్థాపించబడుటయే దాని ఫలితము (అపొ. కార్య. 20:25-28).

రెండు, ఏడు అధ్యాయములలో దానియేలు దర్శనములో చూచిన రెండవ, మూడవ రాజ్యములను పేరుతో గుర్తించుటకు ఎనిమిదవ అధ్యాయయములోని దానియేలు కల మనకు సహాయపడును. బబులోను రాజ్యమునకు తరువాత వచ్చి నదియు, రెండవదియునైన రాజ్యము

మాదీయ - పారసీక రాజ్యము. మూడవది గ్రీకు సామ్రాజ్యము. ఈ క్రింది లేఖనములో దేవుని దూతయైన గబ్రియేలు దానియేలుకు దీనిని వివరించెను.

*నీవు చూచిన రెండు కొమ్ములు గల ఆ పొట్టేలున్నదే. అది మాదీయుల యొక్కయు పారసీకుల యొక్కయు రాజులను సూచించుచున్నది. బొచ్చుగల ఆ మేకపోతు గ్రేకుల రాజు దాని రెండు కన్నుల మధ్యనున్న ఆ పెద్దకొమ్ము వారి మొదటి రాజును సూచించు చున్నది.దానియేలు 8:20,21*

గ్రీకు సామ్రాజ్యము యొక్క విరిగిన కొమ్మునుండి ఇతరమైన నాలుగు రాజ్య ములు పుట్టినవని కూడ ఈ కల బయలు పరచుచున్నది. ఈ కొమ్ము మహా అలెగ్జాండరు ఆధ్వర్యముననున్న గ్రీకు సామ్రాజ్యమును సూచించును. నాగరిక ప్రపంచము (civilized world)లో అధిక భాగమును జయించిన తరువాత పది సంవత్సరములకే క్రీ.పూ. 323 సం. న మహా అలెగ్జాండరు (Alexander the Great) చనిపోయెనని చరిత్ర బయలు పరచుచున్నది. గొప్పవాడైన ఈ అలెగ్జాండరు మరణించిన తరువాత అతనియొక్క సైన్యాధిపతులు నలుగురు అతడు జయించిన భూభాగము లను పంచుకొని ఈ నాలుగు రాజ్యములను స్థాపించిరి (దానియేలు 8:22). పదకొండవ అధ్యాయములో ఈ నాల్గింటిలో రెండింటి మధ్య పోరాటము (struggle)ను మనము చూడ గలము. దక్షిణ దేశపు రాజనియు, ఉత్తర దేశపు రాజనియు వారు గుర్తింపబడిరి. ఈ రాజు లిరువురును పాలించు దేశముల మధ్య నుండు యూదయ యెరూష లేములో ఇశ్రాయేలీయులు ఈ పాటికే పునఃస్థాపింప(re-established)బడి యుండిరి (దానియేలు 9:24, 25). ఉత్తరదేశపు రాజు యూదుల వలన అత్యుగ్రుడాయెను. తత్ఫలితముగా అతడు పరిశుద్ధ నిబంధనకు విరోధి యాయెను (దానియేలు 11:16, 28). యెరూషలేములోని పరిశుద్ధ దేవాలయమును అతడు అపవిత్ర పరచునని దానియేలు చెప్పుచున్నాడు.

*అతని పక్షమున శూరులు లేచి, పరిశుద్ధస్థలపు కోటను అపవిత్రపరచి, అనుదిన బలి నిలిపివేసి, నాశనమును కలుగజేయు హేయమైన వస్తువును నిలువబెట్టుదురు. దానియేలు 11:31*

తిరుగుబాటు చేయుటకును, ఒక స్వతంత్ర జాతిగా తమ్మును తాము స్థిరపరచు కొనుటకును ఈ సంఘటన యూదులను రేకెత్తించె (incited)నని కొందరు పండి తులు తలంచెదరు. ఈ సమయమందే **మక్కాబీయులు తిరుగుబాటు** చేసిరి. ఇది ఇంచు మించుగా క్రీస్తుకు పూర్వం 167 సం. నకు ముందు సంభవించియుండవచ్చును. 1, 2 మక్కాబీయులు అప్రమాణిక గ్రంథములలో ఒక భాగము. ఉత్తర దేశపు రాజులైన సెల్యూకయ రాజులపై యూదులు చేసిన తిరుగుబాటును గూర్చి కొంత చారిత్రాత్మక సమాచారము (historical data)ను అవి మనకిచ్చును. దక్షిణ దేశమైన ఐగుప్తునకు టోలెమీయులు పాలకులైయుండిరి.

"నాశనము కలుగుజేయ హేయమైనది" అను మాటతో దానియేలు గ్రంథము సమాప్తమగు చున్నది. యేసు ఈ మాటను ఎత్తి చెప్పియుండెను. అనుదిన బలి నిలుపు చేయబడిన 1290 దినములకే హేయమైనది సంభవింపవలసియుండెను. మరియు యెరూషలేము నాశనము ఇందిమిడియున్నది. (దానియేలు 12:11; మత్తయి 24:15; లూకా 21:20). రోమీయుల సైన్యములచే క్రీ. శ. 70లో యెరూషలేము నాశనము గావింపబడెనని చరిత్రకారులు మనకు చెప్పుచున్నారు.

చెరకాలమందును, ఆ తరువాత వారి జీవనపోరాటముల (struggles) యందును దేవుని యొద్దనుండి దానియేలు పొందిన సమాచారమంతయు విశ్వాసులైన యూదులకు నిశ్చయముగా అత్యంత ప్రోత్సాహకరమైనదైయుండును. యెరూషలేము మరల కట్టింపవచ్చునని ఆజ్ఞ బయలుదేరిన సమయము మొదలుకొని అధిపతియైన మెస్సీయ వచ్చువరకు ఏడు వారములు మరియు అరువది రెండు వారములు పట్టునని వారికి చెప్పబడెను. అది ఎంత కాలము? వారి చరిత్రను వెను తిరిగి చూచినయెడల (retrospect) అది రమారమి 500 ఏండ్లు అగును.

**ఈ ప్రవచనములు నేడు మనకొరకేమి చేయును?** ఆ కాలము (time)లో, దానియేలు జీవించిన సమయములో మనము జీవించియుండిన యెడల అవి మనకు నాలుగు గొప్పప్రపంచ రాజ్యములను గూర్చి తెలుపును. అప్పటికి వాటిలో ఒకటి (బబులోను) వచ్చియుండెను. మిగిలిన మూడును రాబోవుచుండెను. దానియేలు ప్రవచించినట్టుగా అవి వచ్చియుండెనా? ఔను. చరిత్ర కారులు దానియేలు ప్రవచనములతో ఏకీభవించుచున్నారు. చరిత్రను మనము అంగీకరించగలిగిన యెడల దానియేలు దేవుని ప్రవక్తయైయుండెనని మనము గమనింపవలసి యున్నది. మాదీయ, పారసీక రాజ్యమును గూర్చి దాని సంభవమునకు పూర్వమే దానియేలు చెప్పెను. సంభవమునకు పూర్వమే మాదీయ- పారసీకులపై గ్రీకుల విజయమును గూర్చి కూడ అతడు చెప్పెను. ఈ రెండింటికి తరువాత వచ్చినయొక గొప్ప బలమైన రాజ్యమును గూర్చియు అతడు చెప్పియుండెను. అటువంటి రాజ్యము వచ్చి యుండెనా? ఔను. రోమా సామ్రాజ్యమును గూర్చి ప్రతి ఒక్కరు ఎరుగుదురు.

ప్రపంచ చరిత్ర విషయములో దానియేలు అంత ఖచ్చితముగా నుండి దేవుని నిత్యరాజ్య విషయములో అతడు ఎట్లు పొరబడియుండునని సందేహవాదులు (skeptics) తమ్మును తాము అడుగుకొనవలసియున్నది. దానియేలు పొరబడని పక్షమందు, 2000 సంవత్సరముల క్రితమే దేవుని రాజ్యము స్థాపింపబడినది. మరియు ఆ గొప్ప పర్వతములో నేడు మనమొక భాగము కాగలము. (ఎఫెసీ. 1:20-23; కొలొస్స. 1:3-18). చేతి సహాయము లేక తీయబడిన ఆ రాయి సర్వభూతలమంత మహాపర్వత మాయెను.

రోమా సామ్రాజ్యకాలములో పరలోక మందున్న దేవుడు స్థాపించినదియు, మెస్సీయను రాజుగా కలిగియుండినదియునైన రాజ్యము యిదే. ఈ రాజ్యము ప్రపంచ మంతటను నేడు పౌరులను కలిగియున్నది. భూమిపై ఏ యితర శక్తియు (force) దానికంటె బలమైనది కాదు. ఏ రాజును (force) ఈ రాజ్యము నేలు రాజుకంటె అధికుడు కాడు (ప్రకటన 5:9,10). భూమి మీద దీనికంటె విశిష్టమైన (unique) రాజ్యము కొరకు ఎదురు చూడవలసిన అవసరములేదు. మెట్టుకు కుటుంబముగా వ్యవహరించు ఒక రాజ్యమును దేవుడు కలిగియున్నాడు. ఎల్లప్పుడును ఆయన కోరుకొనినది అదే. మన భౌతిక మరణము, పునరుత్థానము మరియు తీర్పు అనునవి మానవ ప్రమేయమైన (man dimension) దేవుని నిత్యరాజ్యములో నుండి దుర్నీతి పరులను తొలగించుటకు దేవుడు జరిగించు అంతిమఘట్టము (final move) అగును.

ఈ పాఠములో దేవుని రాజ్యస్థాపనను గూర్చి చెప్పిన ప్రవచనములను దానియేలు గ్రంథము నుండి మాత్రమే చర్చించితిమి. అయితే, దావీదు సంతానము (David's seed)ను రాజుగా కలిగియుండు రాజ్యమును గూర్చి యెషయా మొదలగు ఇతర ప్రవక్తలు కూడ చెప్పియుండిరి, వీరంతా ప్రవచించినవి రెండు విభిన్న రాజ్యములు కాకుండిన యెడల, దానియేలు ద్వారా చెప్పబడిన నాల్గవ రాజ్యకాలము లోనే వీరి ప్రవచనములు నెరవేరి పోయెనని మనము గ్రహించవలెను. దావీదు సంతానము యొక్క రాజ్యము ఎట్లు నిరంతరము నిలుచునో అను దానిని గూర్చి దేవుడు అతనితో చేసిన వాగ్దానములను తరువాత పాఠములలో ఒక పాఠమందు చదువుకొందము (2 సమూ. 7:12-16). అదే సమయమందు రాజ దండము (scepter) దావీదును బట్టి యూదా ఇంటియొద్దనే ఎట్లు నిలిచి యుండునో మనము చూచెదము (ఆది. 49:10). దేవునికి ఒకే ఒక రాజ్యమున్నది. దానియేలు మరియు యితర యావన్మంది ప్రవక్తలు ఈ రాజ్యమును గూర్చియే ప్రవచించి యుండిరి. రోమా సామ్రాజ్యకాలములో వారి ప్రవచనములన్నియు నెరవేరినవి (లూకా 1:26-33; అపొ. కార్య. 2:29-36).

## చర్చ కోసం ప్రశ్నలు

1. దానియేలు ప్రవచనములు బబులోను చెరలోని యూదులను ఎట్లు ప్రోత్సహించి యుండెను?
2. దానియేలు యొక్క వ్యక్తిగత జీవితము ఎందువలన మనలను ప్రేరేపింపగలదు?
3. నెబుకద్నెజరు కలలో చూచిన ప్రతిమ చిత్రమును దానియేలు 2వ అధ్యాయము నుండి గీయుము. ప్రతిమ భాగములన్నిటిని గుర్తించి ప్రతి భాగమునకు సంబంధించి సరియైన రాజ్యమును కూడ గుర్తించుము?
4. దానియేలు 7వ అధ్యాయమును చదివి మూడవ ప్రశ్నకు చేసినట్లు అదే అభ్యాసమును (exercise) చేయుము.
5. లౌకిక చరిత్ర ప్రకారము (secular history) దానియేలు గ్రంథమందలి దర్శనములలోని నాలుగు రాజ్యములలో ఒక్కొక్క రాజ్యముయొక్క రమారమి కాలమెంత?
6. యుద్ధములో ఎవరు విజయులో చెప్పగల దానియేలు సామర్థ్యము దేవుని రాజ్యమిపుడు ఒక వాస్తవమాయెనని మనమంగీకరించుటకు ఎట్లు దోహదకారి (వటటవమి) యగును?
7. 11వ అధ్యాయములోని సమాచారము దానియేలు కాలములోని యూదులను ఎట్లు ప్రోత్సహించి యుండెను?
8. 1 & 2 మక్కాబీయుల గ్రంథములలో ఏ చారిత్రాత్మక సంఘటన నమోదు (record) చేయబడినది.
9. నాశనకరమైన హేయవస్తువు నిలుచుట ఆరంభించుటకు ఒక సూచన ఏది? అది యింకను సంభవింపలేదా?
10. దానియేలుకు దేవుడు వివరించిన (set forth) పరిస్థితులన్నింటికి సరిపడు ఒక రాజ్యము పేరు వ్రాయుము.